# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
2-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 131

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తెలంగాణలో పట్టభద్రుల
# ఎమ్మెల్సీ ఎన్నికలు!

వచ్చే ఏడాది మార్చితో రెండు స్థానాలు ఖాళీ

ఆరు నెలల ముందు నుంచే ఎన్నికల సన్నాహాలు

ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్.. పూర్వ వైభవం కోసం భారత రాష్ట్ర సమితి.. బలమైన ఉనికి చాటుకునేందుకు భారతీయ జనతా పార్టీ ప్రయత్నాలు ప్రారంభించాయి.




3లో

## హైడ్రా కమిషనర్
# రంగనాథ్ మార్పు?!

హైకోర్టు న్యాయమూర్తుల అభ్యంతరాలు

రోజురోజుకు పెరుగుతున్న కోర్టు ధిక్కరణ కేసులు

అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు పాటించకపోతే న్యాయవ్యవస్థతో సంఘర్షణ

సీఎం రేవంత్ వెనక్కి తగ్గే అవకాశం

2లో




హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తప్పించడం ఖాయమా? కోర్టు ఆదేశాలను తప్పకుండా పాటించాల్సిందేనా? కేవలం ఒక్క రోజు వ్యవధిలో ఏకంగా ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు హైడ్రా తీరుపై.. కమిషనర్ రంగనాథ్ వైఖరి పై తీవ్రస్థాయిలో అభ్యంతర వ్యక్తం చేశారు. బుల్డోజర్ సంస్కృతి, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలకు దిగడం, కోర్టు ఆదేశాలను బేకాతలు చేయడం వంటి చర్యలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో హైడ్రా భవితవ్యం డైలమాలో పడింది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

# పవన్ బిగ్ స్కెచ్

రిజర్వ్డ్ నియోజకవర్గాలపై ఫోకస్

వచ్చే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు

వ్యూహం మార్చిన జనసేన అధినేత



వచ్చే ఎన్నికలపై జనసేన ఫోకస్ చేసిందా? వీలైనన్నీ ఎక్కువ సీట్లు దక్కించుకోవాలని చూస్తోందా? ముఖ్యంగా రిజర్వ్డ్ నియోజకవర్గాలను సొంతం చేసుకోవాలని చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లలో పోటీచేసిన జనసేన శతశాతం విజయాన్ని సొంతం చేసుకుంది.

(క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో)

అయితే వచ్చే ఎన్నికల్లో వీలైనన్నీ ఎక్కువ స్థానాల్లో పోటీకి సన్నాహాలు చేసుకుంటోంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వ్డ్ నియోజకవర్గాలను టార్గెట్ చేసుకున్నట్టు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగులు వేస్తున్నారు. అటు టీడీపీ నుంచి కూడా పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. ఎందుకంటే రిజర్వ్డ్ నియోజకవర్గాల్లో ఆ పార్టీ గెలిచింది తక్కువ. టీడీపీ ఆవిర్భావం నుంచి చాలా

- మిగతా 2 వ పేజీలో

## భోగాపురం విమానాశ్రయ
# ప్రారంభోత్సవం అదుర్స్!

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం విజయవంతంగా ముగిసింది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేశారు. శనివారం ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక విమానంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి ఘనస్వాగతం లభించింది. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంత్రుల బృందం, ఎంపీలతో పాటు ఎమ్మెల్యేలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పర్యటన విజయవంతం

ప్రత్యేక ఆకర్షణగా ధింసా నృత్య ప్రదర్శన

అంచనాలకు మించి జనం హాజరు

భారీగా పోలీసు భద్రత ..కార్యక్రమం సక్సెస్



- మిగతా 2,3వ పేజీలో



# ఉత్తరాంధ్రకు రావడం గర్వంగా ఉంది!

ఏపీ యువతకు ఉజ్వల భవిత

ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోడీ




# కాంగ్రెస్ ఇల్లు కహాని!

గులాబీ పార్టీ డబుల్ బెడ్ రూమ్ తరహాలో ఇందిరమ్మ టవర్స్

గ్రేటర్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికి సరికొత్త వ్యూహం

పొలిటికల్ డామేజ్ తప్పదు అంటున్న విశ్లేషకులు

2లో

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణలో పేదల సొంతింటి కలతో రాజకీయం నడుస్తోంది.




## తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలకు.. సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరిందన్న సీఎం

పెట్టుబడులు, ఉపాధితో తెలంగాణ వేగంగా అభివృద్ధి

# టిడిపిలోకి వల్లభనేని వంశీ మోహన్!

పట్టిసీమ ప్రాజెక్టు భేష్ అంటూ కామెంట్స్

ముఖ్యమంత్రి గారు అంటూ చంద్రబాబు పట్ల గౌరవభావం

మారిన వివాదాస్పద నేత వైఖరి



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:వల్లభనేని వంశీ మోహన్ మనసు మారుతోందా? ఆయన తిరిగి టిడిపికి దగ్గరవుతారా? తన తప్పు తెలుసుకున్నారా? అందుకే చంద్రబాబును గౌరవిస్తున్నారా?

3లో



# వైసీపీకి రోజా గుడ్ బై


## ఏపీ రాజకీయాలకు స్వస్తి

తమిళ చిత్ర పరిశ్రమ వైపు అడుగులు

జగన్ నగిరి టిక్కెట్ నిరాకరించడమే కారణం

(క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో) మాజీ మంత్రి ఆర్కే రోజా కనిపించడం లేదు ఎందుకు? ఆమె రాజకీయాల నుంచి తప్పుకుంటారా?

2లో



# హైడ్రా కమిషనర్ రంగనాథ్ మార్పు?!

(మొదటి పేజీ తరువాయి)

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు..

హైదరాబాదులో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటయింది హైడ్రా. అయితే లోతుకుంట భూవివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రంగనాథ్ ను వెంటనే పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించింది. ఏకంగా హైడ్రాను పౌరాణిక రాక్షస మృగంతో న్యాయమూర్తి పోల్చారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. అయితే మిగతా డివిజనల్ బెంచ్ భిన్న వైఖరి వ్యక్తం చేస్తుందని అంతా భావించారు. కానీ వేరు వేరు పిటిషన్లపై విచారణ సందర్భంగా ఇతర న్యాయమూర్తులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా చేపడుతున్న ఆకస్మిక చర్యలు, విచారణ అధికారుల అతిక్రమనను తీవ్రంగా తప్పుపట్టారు. స్వయంగా కమిషనర్ రంగనాథ్ దాదాపు 62 కోర్టు ధిక్కరణ కేసుల్లో నిందితుడిగా ఉండడం న్యాయవ్యవస్థ తీవ్రంగా పరిగణించింది. అందుకే కీలక ఆదేశాలు ఇచ్చింది.

### రేవంత్ కలల ప్రాజెక్టు..

వాస్తవానికి ప్రభుత్వ ఆస్తుల తో పాటు చెరువుల పరిరక్షణకు రేవంత్ సర్కార్ ఈ హైడ్రా వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇది రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్ట్. బ్రాండ్ హైదరాబాద్ పునరుద్ధరణగా దీనిని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రారంభంలో ప్రజల నుంచి, పర్యావరణ వేత్తల నుంచి పెద్ద ఎత్తున మద్దతు





లభించింది. కానీ ఇప్పుడు న్యాయస్థానాల్లో ఆ వ్యవస్థపై పిటిషన్లు దాఖలవుతుండడం.. న్యాయమూర్తులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండడంతో.. రేవంత్ సర్కార్కు రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద సవాల్ గా పరిణమించాయి.

### తప్పదు తప్పించడం..

హైకోర్టు ఏకంగా హైడ్రా కమిషనర్ రంగనాథును మార్చాలని ఆదేశించడం సంచలనంగా మారింది. న్యాయ సమ్మతమైన ఆదేశాలను గౌరవించే ఐపీఎస్ అధికారిని నియమించాలని సూచించడం మాత్రం గమనార్హం. ఒకవేళ కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా రంగనాథ్ ను అదే పోస్టులో కొనసాగిస్తే.. ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. అందుకే సీఎం రేవంత్ త్వరగా ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రంగనాథ్ ను తప్పిస్తే ఎలా ఉంటుంది అనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవస్థను మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లే అధికారి ఎవరు అవుతారు అనేది ఇప్పుడు ప్రశ్న. అయితే సుప్రీం కోర్టు వరకు వెళ్లినా.. రంగనాథును కొనసాగించేందుకు రేవంత్ దూకుడుగా ముందుకు వెళ్తారని ప్రచారం సాగింది. కానీ ఈ విషయంలో సంక్లిష్టతకు తావు ఇవ్వకుండా మధ్య మార్గంగా వెళ్లాలని రేవంత్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?


# వైసీపీకి రోజా గుడ్ బై

(మొదటి పేజీ తరువాయి)

తమిళ రాజకీయాల వైపు అడుగులు వేస్తారా? నగరి నుంచి ఆమెను తప్పించడంతోనే ఈ నిర్ణయానికి వచ్చారా? ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో ఇప్పుడు దీనిపైనే చర్చ నడుస్తోంది. ఏపీలో వైసీపీ యాక్టివ్ అయ్యింది. వరుసపెట్టి ఆందోళనలను జరుపుతోంది. కానీ ఆర్కే రోజా పెద్దగా కనిపించడం లేదు. ఆమె నగరి నుంచి తన మకాం చెన్నైకు మార్చినట్టు ప్రచారం సాగుతోంది. ఒక వేళ వైసీపీలో యాక్టివ్ గా ఉన్నా వచ్చే ఎన్నికల్లో నగరి టిక్కెట్ లభించే ఛాన్స్ లేదని తెలుస్తోంది. అక్కడ ఈసారి బీసీలకు ఛాన్స్ ఇచ్చేందుకు జగన్ మొగ్గుచూపుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందుకే క్రమేపీ ఏపీ రాజకీయాలకు దూరమై..తమిళ చిత్ర పరిశ్రమల్లో చేరి.. ఎన్నికల సమయంలో పరిస్థితి బట్టి అడుగులు వేయాలని రోజా ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

### ఓటమి తరువాత ప్రచారం...

మొన్నటి ఎన్నికల్లో నగరి నుంచి ఓడిపోయిన తరువాత రోజాపై అదే ప్రచారం సాగింది. ఆమె వైసీపీకి దూరమవుతారని కూడా అనేక వార్తలు వచ్చాయి. అవన్నీ గాలి వార్తలుగానే మిగిలిపోయాయి. అయితే తాజా పరిణామాలతోనే రోజాపై కొత్త ప్రచారం మొదలైంది. పాత కేసులను తిరగదోడి వైసీపీ నేతలపై కూటమి ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ హయాంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ పూర్తయ్యింది. దాదాపు రూ.100 కోట్ల అవినీతి జరిగినట్టు ఆరోపణలున్నాయి. అప్పటి క్రీడల శాఖ మంత్రిగా ఉన్న రోజా అరెస్టు ఖాయమని కూడా ప్రచారం సాగింది. అందుకే రోజా వ్యూహాత్మకంగా సైలెన్స్ పాటిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజా అవినీతికి సంబంధించి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలు సేకరించింది. అందుకే ఇది తెలిసి రోజా తమిళ చిత్ర పరిశ్రమ వైపు వెళ్లిపోయినట్టు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.



### ఈసారి నగిరి బీసీలకు..

మరోవైపు నగిరి వైసీపీ టిక్కెట్ ఈసారి జగన్ బీసీలకు కేటాయిస్తారని ప్రచారం సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో రోజా అభ్యర్థిత్వం మార్పుపై పెద్ద ప్రచారం నడిచింది. కానీ రోజా విషయంలో జగన్ కాస్తా మినహాయింపు ఇచ్చారు. అయితే ఆమెకు ఆ నియోజకవర్గంలో వ్యతిరేకత ఉంది. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో వ్యతిరేక గ్రూపులు ఉన్నాయి. వారికి సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మద్దతు ఉందని తెలుస్తోంది. అందుకే ఈసారి రోజాకు బదులుగా ఓ బీసీ నేతను రంగంలోకి దించాలని జగన్ గట్టి నిర్ణయానికి వచ్చారట. అయితే రోజా ఏపీలో ఇతర పార్టీల్లో చేరేందుకు ఛాన్స్ లేదు. అలాగని వైసీపీలో కొనసాగేందుకు రాజకీయ అవకాశాలు లేవు. అందుకే సినిమాల పేరుతో చెన్నై వెళ్లిపోయారని.. క్రమేపీ ఏపీ రాజకీయాలకు గుడ్ బై చెబుతారని టాక్ నడుస్తోంది. త్వరలో రోజా నటించిన తమిళ చిత్రం విడుదల కానుంది. అది సక్సెస్ అయితే వరుసగా తమిళ సినిమాలు ఒప్పుకొని ఇక్కడే ఉండిపోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. మరి ఆ ప్రచారంలో నిజం ఎంత ఉందో తెలియాలి.

## భోగాపురం విమానాశ్రయ

# ప్రారంభోత్సవం అదుర్స్!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** సీఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీని పొందూరు ఖద్దరు వస్త్రాలతో సత్కరించారు. బొబ్బిలి వీణను బహూకరించారు. మరోవైపు 200 మంది విద్యార్థుల కూచిపూడి నృత్యాలతో ప్రధానమంత్రి స్వాగత కార్యక్రమం ఆకట్టుకుంది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### పర్యటన సాగిందిలా..

మరోవైపు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ.. లోపల పలు విభాగాలను పరిశీలించారు. ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రతిబింబించేలా పనులు చేపట్టడంపై అభినందనలు తెలిపారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులో సభ వేదికు బయలుదేరారు. అయితే ర్యాలీలో భాగంగా ఏర్పాటుచేసిన గిరిజన సంప్రదాయ నృత్య ప్రదర్శన ధింసా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు 13,500 మంది గిరిజన కళాకారులు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. వారి కలను చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రముగ్ధులయ్యారు. మరోవైపు ఈ నృత్య ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డులో నమోదు చేసుకుంది. సోషల్ మీడియాలో సైతం విపరీతంగా ట్రెండింగ్ లో నిలిచింది.

### మూడు లక్షల మందికి పైగా హాజరు..

మరోవైపు సభకు భారీగా జనాలు హాజరయ్యారు. దాదాపు రెండు లక్షల మంది జనాభా వస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేశారు. కానీ దాదాపు మూడు లక్షల మందికి పైగా జనాలు వచ్చినట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం వందల మంది



హాజరయ్యారు.. క్రమేపి వేల మంది గా మారారు. మధ్యాహ్నానికి లక్షల మంది అయ్యారు. దాదాపు మూడు లక్షల మంది హాజరై ఉంటారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చినట్లు అర్థం అవుతుంది. దాదాపు 5 వేలకు పైగా బస్సులను ఏర్పాటు చేశారు. ఆపై ప్రైవేటు వాహనాల్లో సైతం తరలివచ్చిన వారు ఉన్నారు. అయితే ఈ స్థాయిలో జనం రావడంతో కూటమిలో ఒక రకమైన ఆనందం వెల్లివిరుస్తోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం, పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతోనే జనతాకిడి పెరిగినట్లు తెలుస్తోంది.

### డిజిపి పర్యవేక్షణలో..

మరోవైపు పోలీసులు సైతం భారీ భద్రతా చర్యలు చేపట్టారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా నేతృత్వంలోని ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఎస్పీలు, అదనపు ఎస్పీలు, డీఎస్పీల నేతృత్వంలో పర్యవేక్షణ సాగింది. 7000 మంది పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. వీరికి కేంద్ర బలగాలు అదనం. ఒకవైపు శాంతిభద్రతలు, మరోవైపు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి వాటిపై పోలీసులు దృష్టి పెట్టారు. దాదాపు పది చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడంతో.. ఎటువంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా.. సజావుగా ఈ కార్యక్రమం ముగిసింది.

# పవన్ బిగ్ స్కెచ్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వుడ్ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి గెలుపు దక్కలేదు. మొన్నటి ఎన్నికల్లో మాత్రం జనసేనతో కూటమి కట్టడంతో గెలుపు దక్కించుకుంది. అందుకే ఈసారి రిజర్వుడ్ నియోజకవర్గాలను ఎక్కువగా జనసేనకు విడిచిపెట్టాలని టీడీపీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు కూడా ప్రచారం సాగుతోంది.

### ఇదీ పరిస్థితి..

రాష్ట్రంలో ప్రస్తుతం రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గాలు 36 ఉన్నాయి. 4 పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. అయితే ఎస్సీ రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గాలు 29. ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు 7. అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఎస్టీలకు రిజర్వు అయ్యింది. ఎస్సీకు సంబంధించి అమలాపురం, చిత్తూరు, తిరుపతి నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో రిజర్వుడ్ నియోజకవర్గాలు మరింత పెరగనున్నాయి. అయితే పెరిగే నియోజకవర్గాల్లో సింహభాగం స్థానాలను జనసేన తీసుకోనుంది. అందుకే ఆ నియోజకవర్గాలపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. వాస్తవానికి రిజర్వుడ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ కంచుకోటలుగా ఉండేవి. అయితే రాష్ట్ర విభజనతో ఆ పార్టీ పతనం కావడంతో సంప్రదాయ ఓటు బ్యాంకు అంతా వైఎస్సార్ కాంగ్రెస్ వైపు మళ్లింది. అందుకే ఇప్పుడు జనసేన రంగంలోకి దిగడంతో వైసీపీలో కలవరం ప్రారంభమైంది.

### అప్పటి నుంచే..

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మొన్నటి ఎన్నికల ముందు నుంచి గిరిజన ప్రాంతాలపై ఫోకస్ చేశారు. దాని ఫలితంగా ఎన్నికల్లో రిజర్వుడ్ నియోజకవర్గాల్లో కూటమి గెలుపు సాధ్యమైంది. అయితే దానిని మరింత పదిలపరచుకునేందుకు



పవన్ చేసిన ప్రయత్నాలు కొంతవరకూ విజయవంతం అయ్యాయి. తరచూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించడం, గిరిజనులతో మమేకం కావడం, మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం మౌలిక వసతులకల్పనతో గిరిజనుల వైఖరిలో మార్పు వచ్చింది. ఇంతవరకూ ఏ ప్రభుత్వాలు కూడా చేయని విధంగా గిరిజన ప్రాంత రూపురేఖలను మార్చారు పవన్. ఆయన గ్రామీణాభివ-ద్ధితో పాటు అటవీ శాఖ బాధ్యతలు చూస్తుండడంతో గిరిజన ప్రాంతాల్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పెద్ద ఎత్తున మౌలిక వసతులకల్పన జరుగుతోంది. అందుకే గిరిజనుల్లో మార్పు వస్తోంది. అందుకే రిజర్వుడ్ నియోజకవర్గాలను తీసుకునేందుకు పవన్ ఒక నిర్ణయానికి వచ్చారు. టీడీపీ నుంచి కూడా పెద్దగా అభ్యంతరాలు లేవు. అయితే ఈ పరిణామంతో వైసీపీ భయపడుతోంది. 2014, 2019 ఎన్నికల్లో రిజర్వుడ్ నియోజకవర్గాలను క్లీన్ స్వీప్ చేసింది. కానీ ఇప్పుడు జనసేన కన్నేయడంతో ఆ పార్టీలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

# కాంగ్రెస్ ఇల్లు కహాని!

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అంటూ గులాబీ పార్టీ పొలిటికల్ గేమ్ నడిచింది. ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తోంది. హైదరాబాద్ మహానగరంలో సొంతింటి కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న ప్రజలను రాజకీయ లబ్ధికి వాడుకోవడానికి హస్తం పార్టీ కసరత్తు చేస్తోంది. నగర నడిబొడ్డున ఇందిరమ్మ టవర్స్ పేరుతో రూ.40 లక్షలు నుంచి రూ.60 లక్షల విలువైన ప్లాట్లను.. కేవలం ఆరు లక్షలకే ఇస్తామంటూ ఆఫర్ చేసింది. ఐదు లక్షల రూపాయల సబ్సిడీ, రిజర్వేషన్ల శాతం, మీసేవ దరఖాస్తులు అంటూ సుదీర్ఘమైన నిబంధనల జాబితాను ప్రకటించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇంటి పథకాన్ని తెరపైకి తెచ్చినట్లు అర్థం అవుతోంది.


### అప్పట్లో గులాబీ పార్టీ అలా..

గులాబీ పార్టీ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకంపై ఏ రేంజ్ లో ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఇది పూర్తిగా ఉచిత పథకం అని చెప్పి.. లక్షలాది మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో అర కొరగా నిర్మించి తుస్సుమనిపించారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా కెసిఆర్ ఫార్ములాను కొద్దిగా మార్పు చేసి అమలు చేస్తుందని విమర్శలు వస్తున్నాయి. ఉచితం అని చెప్పకుండా.. ఆరు లక్షల రూపాయల భాగస్వామ్యం పేరుతో ప్రజల నుంచి ఆశలు రేకెత్తించి.. గ్రేటర్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ సరికొత్త హంగామాకు తెర తీసినట్లు స్పష్టమౌతోంది.

### అంతా అస్పష్టత..

తెలంగాణ వ్యాప్తంగా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ కడతామని ప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి ఆ ఇళ్ల నిర్మాణానికి సరిపడా భూములు ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదు. ఈ విషయంలో మాత్రం గులాబీ పార్టీ ఫార్ములాను అనుసరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. గత ప్రభుత్వం చేసిన పాత తప్పులనే మళ్లీ పునరావృత్తం చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో గులాబీ పార్టీ చూపించిన డబుల్ బెడ్ రూమ్ డ్రీమ్ ఎలాగైతే ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారో.. ఇప్పుడు ఇందిరమ్మ టవర్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తోందన్న విమర్శ వ్యక్తమవుతోంది.






## హవ్వా ఇదేమి చిత్రం.. కబ్జా చెయ్యడమే కాదు ఫోర్జరీ కూడా చేస్తావనమాట..!?

## కంగుతిన్న పంచాయతీ సెక్రటరీ..మర్రిగూడ పీఎస్ లో పిర్యాదు.

## సార్ పరువు తీస్తున్న సంసారి... గతంలో అధికారులను కొట్టమన్నదే ఇతగాడే..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**

**అత్త సచ్చిన ఆరు నెలలకు..కోడలు ఉట్టి పట్టుకొని ఏడ్చినట్లు.. ఏందయ్యా ఈ యేశాలు పూటకొక్కటి.. కబ్జా సురుడు చివరికి ఫోర్జరీ చేసి అడ్డంగా బుక్ అయిన, సంఘటన మండలంలోని కుదాబక్షుల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ప్రభుత్వ భూమిని చేజిక్కించుకోవాలని చూసి, ఏకంగా గ్రామ పంచాయతీ నకిలీ స్టాంపులు చేయించి, పోర్జరీ సంతకాలతో ధ్రువీకరణనే తయారు చేశారు.**

పాత ఇంటికి పన్ను కట్టిన పేపర్ లను, ఇదేనని కాలీ జాగను కొట్టెయ్యబోయే క్రమంలో అడ్డంగా బుక్ అయ్యాడు. ఈ తతంగం అంతా గ్రామంలో, చోటా మోటా లీడరే దగ్గరుండి తయారు చేయించినట్లు తెలుస్తుంది.!? రాజయ్య, హన్మయ్య భూములను డబల్ రిజిస్ట్రేషన్ చేయించి, సొమ్ము కూడబెట్టుకున్న సదరు వ్యక్తి నా అంత మోతేబారి లేదని, ఏకంగా ప్రభుత్వ అధికారి సంతకాన్నే చెక్కేసాడు.. ఇదేమి చిత్రమో రాములా..!? ఈ ఎంటాసి పనులు బయట పడితే, సార్ కి ఎలా మొఖం చూపిస్తావని పలువురు అడుగుతున్నారు.!? రైతుల సొమ్ము తిన్నది, ప్రభుత్వ భూమి కబ్జా చేసినది చాలక, గిప్పుడు అధికారుల సంతకాలే పెడుతున్నాడు అంటే, ఇగ చట్టం మీద ఈ చిట్టి నాయుడికి ఎం లెక్క ఉన్నట్లు అని ప్రశ్నిస్తున్నారు స్థానికులు.!? రోజుకో పెంటాసి పనులు చేసే, ఇతగాడిపై గ్రామస్థులు కూడా గుర్రుమంటున్నారు.!? ఇదే భూమి విషయంలో విచారణకు వచ్చిన ఎంపిఓను, కొట్టమని కూడా పలువురికి సలహాలు ఇచ్చిన వీడియో కూడా వైరల్ అవుతుంది.. గతంలో ఈ వ్యక్తే ఓ ప్రభుత్వ మండల స్థాయి మహిళా అధికారిని, వీడియోలు ఉన్నాయని బెదిరించి పనులు చేపించుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయని, మండల ప్రజలు అనుకుంటున్నారు.?! నా అంత మొనగాడే లేదని, కాలర్ ఎగురవేసే ఇతగాడి చిల్లర చేతలపై, అనేకులు మండిపడుతున్నారు. ఇప్పటికి అధికారులను బెదిరిస్తూ, బలవంతంగా పనులు చేయించుకునే ప్రయత్నం చేస్తూ ఉంటాడని వినికిడి..!? ఈ ఫోర్జరీ సంతకాలు, స్టాంపుల వ్యవహారం కాస్తా మర్రిగూడ పోలీస్ స్టేషన్ కి చేరుకుంది. పంచాయతీ సెక్రటరీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఈ దొరసామి నాయుడు రాసిన దస్తూరి కాగితాల చేతి రాత, ఫోర్జరీ కాగితాలలో ఉన్న చేతి రాత ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది..!?

**పూర్తి వివరాలతో మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు**

# ఉత్తరాంధ్రకు రావడం గర్వంగా ఉంది!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** ఉత్తరాంధ్ర భూమికి రావడం ఎంతో గర్వంగా ఉంది అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. పవిత్రమైన మాసంలో ఈ పవిత్రమైన ఉత్తరాంధ్ర భూమికి రావడం ఎంతో గర్వంగా భావిస్తున్నట్లు చెప్పారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు తెలిపారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం తో ఏపీ యువత ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం అని చెప్పుకొచ్చారు. ఒకేసారి 13,000 మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం అని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం కనిపించిందని చెప్పారు.



**చరిత్రకు నాంది: చంద్రబాబు..**

ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికినట్లు సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్రకు మణిహారం అన్నారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయని చెప్పారు. కొత్త చరిత్రకు నాంది పడింది అన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఏపీ అభివృద్ధిని అడ్డుకునేందుకు చాలా మంది ప్రయత్నించారని.. ఉత్తరాంధ్రను అవహేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయే పరిస్థితికి వచ్చారని చెప్పారు. ఇబ్బందులను అధిగమించుకొని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించుకోవడం గర్వకారణంగా వివరించారు.

**సరికొత్త అధ్యాయం : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..**

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్పోర్ట్ సరికొత్త అధ్యాయంగా తేల్చి చెప్పారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. దేశాన్ని ప్రగతి పథంలో వేగంగా నడిపిస్తున్న నేత మోడీ అని .. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను సాకారం చేస్తున్నారని కొనియాడారు. దేశాన్ని వికసిత్ భారత దిశగా నడిపిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఏపీ అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందని చెప్పారు.

**ఎర్ర బస్సు రాదు అన్నారు: లోకేష్..**

ఎర్ర బస్సు రాదన్న చోటుకు ఎయిర్ బస్ వచ్చింది అంటూ మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చారని చెప్పారు. ఎయిర్పోర్టుకు ఉత్తరాంధ్ర యోధుడు అల్లూరి పేరు పెట్టడం నిజంగా శుభపరిణామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారని... ఎయిర్పోర్టుకు ఏపీ పవర్ ఇంజన్ గా మారబోతోందన్నారు. చాలా వేగంగా ఎయిర్ పోర్టును నిర్మించిన జిఎంఆర్ సంస్థకు అభినందనలు తెలిపారు.

**ఇది ఉత్తర ద్వారం: రామ్మోహన్ నాయుడు**

భోగాపురం ఎయిర్పోర్ట్ ఏపీకి ఉత్తర ద్వారం అని అభివర్ణించారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. యుగానికి ఒక్కసారి జరిగే కార్యక్రమం ఇదేనని.. భోగాపురం ఎయిర్పోర్ట్ తో ప్రపంచం చూపు ఉత్తరాంధ్ర వైపు ఉందన్నారు. ఎర్ర బస్సు కూడా తిరగని ప్రాంతానికి ఎయిర్పోర్ట్ అవసరమా అని హేళన చేశారని... ఇప్పుడు ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగబోతున్నాయని చెప్పారు.

**చరిత్రలో సువర్ణ అక్షరాలతో..**

ఉత్తరాంధ్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది అని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం తో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఏపీ అభివృద్ధిని ప్రధాని మోదీ తన భుజాలపై ఎత్తుకున్నారని.. ఉత్తరాంధ్ర ఉత్పత్తులను ఇకపై నేరుగా విదేశాలకు ఎగుమతి చేయవచ్చు అన్నారు.

# తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు!

ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. కాంగ్రెస్ హై కమాండ్ ఢిల్లీ వేదికగా నిర్వహించిన అత్యున్నత సమావేశంలో అభ్యర్థుల ఎంపికపై కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకత కోసం ప్రతి స్థానానికి ముగ్గురు బలమైన అభ్యర్థులతో కూడిన ప్యానెల్ జాబితాను తయారుచేసి సమర్పించాలని జిల్లా ఇన్చార్జి మంత్రులను ఆదేశించింది.

**రెండు స్థానాలు ఖాళీ..** తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న.. మహబూబ్ నగర్- రంగారెడ్డి= హైదరాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి భారత రాష్ట్ర సమితి తరుపున ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణిదేవిలు పదవీకాలం 2027 మార్చి 29 తో ముగియనుంది. దీంతో వీరి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. ఆరు నెలల ముందుగానే ఈ ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు చేయనుంది ఎన్నికల సంఘం. అందుకే ఇప్పుడు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఎలాగైనా ఆ రెండు సీట్లను కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి.

**ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న..**

గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండేవారు. అయితే ఆయన ఎమ్మెల్యేగా గెలవడంతో.. వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానం ఖాళీ అయింది. 2024 జూన్ లో దానికి బైపోల్ జరిగింది. ఆ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిచారు. అయితే ఆ ఎమ్మెల్సీ పదవీకాలం ఇప్పుడు పూర్తయింది. మరోవైపు 2021లో గెలిచారు వాణిదేవి. ఆరేళ్ల గడువు ముగుస్తుండడంతో ఇప్పుడు ఎన్నిక అనేది జరిపించేందుకు ఎన్నికల సంఘం పావులు కదుపుతోంది.

**ముందస్తుగా ఓటర్ల నమోదు..**

సాధారణంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అనేసరికి ఓటర్ల నమోదు ప్రక్రియ కీలకం.. ఎందుకంటే సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా, చాలా సంక్లిష్టంగా, దీర్ఘకాలికంగా సాగుతుంది. సాధారణ అసెంబ్లీ లేదా లోక్సభ వాటర్ల జాబితా లాగా అది పాత జాబితా కొనసాగింపుగా కాకుండా.. ప్రతి ఎన్నికకు కొత్త నిబంధనల ప్రకారం కొత్త ఓటర్లను నమోదు చేయాల్సి ఉంటుంది. నోటిఫికేషన్ లేదా పోలింగ్కు దాదాపు నాలుగు నుంచి ఐదు నెలల ముందే ఈ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈ లెక్కన త్వరలో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రారంభించనున్నారు. అందుకే ముందస్తుగా అభ్యర్థులను ప్రకటిస్తే వారే ఓటర్ల నమోదు బాధ్యత తీసుకుంటారు.

**గోల్డెన్ ఛాన్స్..**

గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ పార్టీల స్థితిగతులనే మార్చేసాయి. అయితే ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్న భారత రాష్ట్ర సమితి బలమైన అభ్యర్థులను బరిలోదించి ఈ రెండు స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. పైగా అందులో ఒకటి సిట్టింగ్ స్థానం. మరోవైపు తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ మద్దతు గెలిచారు. తర్వాత అదే పార్టీకి వ్యతిరేకమయ్యారు. అయితే ఈసారి భారతీయ జనతా పార్టీ సైతం బలమైన అభ్యర్థులను రంగంలో దించాలని చూస్తోంది. దీంతో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అనేది గట్టిగానే ఉండనుంది.

# తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలకు.. సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 1: తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరిందని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే తలసరి ఆదాయం రూ. 38,900 పెరిగిందని, 10.23 శాతం వృద్ధి నమోదు కావడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల విస్తరణ, ఉపాధి అవకాశాల పెరుగుదలతో తెలంగాణ దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని సీఎం తెలిపారు. అభివృద్ధి ఫలాలు మహిళలు, రైతులు, యువతకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# టిడిపిలోకి వల్లభనేని వంశీ మోహన్!


అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇటీవల పట్టిసీమ ప్రాజెక్టు విషయంపై సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు వల్లభనేని వంశీ మోహన్. అందులో ముఖ్య మంత్రి గారు అంటూ గౌరవిస్తూనే.. ఒక విన్నపం కూడా చేశారు. పట్టిసీమ పథకం భేష్ అని కొనియాడారు. గన్నవరం నియోజకవర్గానికి పట్టిసీమ నీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఇదే పట్టిసీమను వైసీపీ వ్యతిరేకించింది. ఇప్పుడు దానిని కొనియాడడమే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల గౌరవంగా వ్యవహరిస్తున్నారు వల్లభనేని వంశీ మోహన్. ఈ లెక్కన ఆయన త్వరలో టిడిపిలో చేరుతారని తెగ ప్రచారం నడుస్తోంది.

**తరచూ వివాదాస్పద కామెంట్స్..**

వల్లభనేని వంశీ మోహన్ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందడానికి ఆయన చేసే కామెంట్స్ కారణం. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు తో పాటు లోకేష్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒక విషయంలో చంద్రబాబు సతీమణిని కూడా దూషించారు. అప్పట్లో చంద్రబాబు శాసనసభ నుంచి వాకౌట్ చేయడానికి కూడా వల్లభనేని వంశీ కారణం. కొడాలి నాని తో కలిసి వల్లభనేని వంశీ మోహన్ చంద్రబాబును టార్గెట్ చేసుకునేవారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై వారిద్దరిని ప్రయోగించేవారు. కానీ మొన్నటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి చేతిలో దారుణంగా ఓడిపోయారు వల్లభనేని వంశీ మోహన్. అప్పటినుంచి ఆయన వైఖరిలో మార్పు వచ్చింది. కేసుల్లో ఇరుక్కున్నారు. దాదాపు 150 రోజుల వరకు రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత ఆయన తన వ్యాఖ్యలను, వాటి తీవ్రతను తగ్గించుకున్నారు. ఇప్పుడు చంద్రబాబు పట్ల గౌరవభావంతో మెలుగుతుండడంతో తిరిగి టిడిపికి దగ్గర అవుతారన్న ప్రచారం నడుస్తోంది.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

వాస్తవానికి తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వల్లభనేని వంశీ మోహన్. 2009లో తొలిసారిగా విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అటు తరువాత జూనియర్ ఎన్టీఆర్ ప్రోత్సాహంతో గన్నవరం టిడిపి టికెట్ ను దక్కించుకున్నారు 2014లో. ఆ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం విజయం దక్కించుకున్నారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది కాలానికి ఆయన వైసీపీలోకి ఫిరాయించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్ ను టార్గెట్ చేసుకున్నారు. వారిద్దరి విషయంలో దారుణంగా వ్యాఖ్యానాలు చేసేవారు. అందుకు మూల్యం చెల్లించుకున్నారు. కూటమి వచ్చిన తర్వాత అరెస్టు అయ్యారు. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత ఆయన వైఖరిలో మార్పు వచ్చింది. ఇప్పుడు టిడిపికి దగ్గరవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.



పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమీలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది.

# ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం !

ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మనమెంతకాలం ఉంటామన్నది పక్కన పెట్టి అభివృద్ధిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు. విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశ్శాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు. చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే!

మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది

2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి ర ఆవడంతో ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.



# అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల తయారీ

### ఆకస్మిక తనిఖీల్లో వెలుగుచూసిన నిబంధనల ఉల్లంఘనలు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లాలో వినియోగదారుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా ఆహార పదార్థాలను తయారు చేస్తున్న ఓ పరిశ్రమపై హెచ్-ఫాస్ట్ బృందం, ఆహార భద్రత శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు తీవ్ర నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి. అధికారుల పరిశీలనలో పరిశ్రమ ఆవరణ అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో పాటు ఫ్రైమ్స్, ఉల్లిపాయ రింగ్స్ వంటి ఆహార పదార్థాలను నేలపైనే ఆరబెడుతున్నట్లు గుర్తించారు. ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన కనీస పరిశుభ్రత ప్రమాణాలను కూడా సంస్థ అమలు చేయడం లేదని అధికారులు తెలిపారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు చేతి తొడుగులు, తల కవర్లు, ముఖ కవచాలు ధరించకుండా విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అలాగే పరిశ్రమ ప్రాంగణంలో గుట్కా మరకలు కనిపించడం పట్ల అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తనిఖీల సందర్భంగా ఫ్రైమ్స్ తయారీలో నిషేధిత కృత్రిమ రంగులను వినియోగిస్తున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై స్పష్టత కోసం వివిధ ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. ప్రయోగశాల నివేదికలు వచ్చిన అనంతరం ఆహార భద్రత చట్టాల ప్రకారం సంబంధిత సంస్థపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. వినియోగదారుల ఆరోగ్యంతో రాజీపడే సంస్థలపై ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం

### డా. భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన వెలుగుమట్ల మిగిలిన భూదాన బాధితులందరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా బుధాన భూమిలో నివాసముంటున్న ప్రజల ఇల్లు కూల్చడం అత్యంత అమానుషం ఇది రాజ్యాంగ విరుద్ధం కూల్చినవాడి కులం కూల్చి వేయబడ్డవాడి కులం వేరు కనుకనే ఈ దుర్మార్గం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలి ప్రభుత్వం తక్షణమే మేల్కొని మిగతా బాధితులందరికీ కూడా వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి లేనియెడల రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని మా ఎంపీలతో పార్లమెంట్లో వెలుగుమట్ల అంశాన్ని లేవనెత్తి ఖమ్మం ఎంపీ రెడ్డి గారిని నిలదీస్తాము అన్నారు. రాష్ట్రపతి గారిని స్వయంగా కలిసి ఇలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కూల్చిన అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే సస్పెండ్ చేసి కూల్చిన వారి ఇల్లు ఖరీదులను వీరి వద్దనే రికవరీ చేసేదాకా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని అన్నారు. మరో గౌరవ అతిథి జస్టిస్ చంద్ర కుమార్ గారు మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేసి మేము పరిశీలించగా ఇది కొందరు భూ బకాసురులు స్వాధీనం చేసుకునేందుకే అధికారులను బ్లాక్ మెయిల్ చేసి ఈ కుట్రకు పూనుకున్నారు.. ఇప్పటికే బాధితులకు మద్దతుగా లీగల్ గా నేను మద్దతు ఇస్తూ వస్తున్నాను కానీ మిగతా బాధితులకు ఆ వెలుగుమట్లలోనే ఇల్లు నుంచి ఇవ్వకపోతే అందరిపై హైకోర్టులో కేసులు వేస్తాము సుప్రీంకోర్టు దాకా ఈ విషయాన్ని తీసుకువెళతాము ప్రత్యక్షంగా నేనే అమర నిరాహార దీక్షకు పూనుకుంటాను అన్నారు. మరో అతిథి పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు ఆవేదన చెంది భారీ మహాధర్నాను కొనసాగించి వెలుగుమట్లలోనే వారికి ఇల్లు వచ్చేదాకా అమర నిరాహార దీక్ష చేసిన డా. విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ బాధితులు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన మహాధర్నా ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి 311 ఇల్లు ఇచ్చిందని మిగిలిన వారికి తక్షణమే అదే వెలుగుమట్లలో నిర్మించి ఇవ్వాలని లేనియెడల బాధితులతో రేవంత్ రెడ్డి ఇంటిదాకా పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు. ఖమ్మంలో కొనసాగుతుంది కమ్మ కుల రాజకీయ ఆధిపత్యం అని దానికి ఆజ్ఞ పోస్తుంది తుమ్మల నాగేశ్వరావు అని తన కులాన్ని ప్రేమగా చూడటం వారికి సౌకర్యాలు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమన్నారు ఈ వెలుగుమట్ల ఘటన వారి కురత్వాన్ని వెలుగు చాటింది. ఇక వారి రాజకీయ సమాధికి పునాదులు పడ్డాయని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో నాయకత్వం వహిస్తున్న వారి సామాజిక వర్గాన్ని కలుపుకొని తుమ్మల నాగేశ్వరరావు ఈ పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు సిద్ధపడ్డాడు. ఇది జిల్లా కాదు అని ఇది ఒక కమ్మ దేశమని ఇక్కడ 90% గా ఉన్న దళిత బహుజనులు ఆత్మగౌరవం లేకుండా బ్రతుకుతున్నారని వెలుగుమట్ల ఘటన చెప్పకనే చెబుతుంది. 729 ఇల్లు కూర్చోమని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకొని 311మందికి వెలుగుమట్లలో మిగతా వారిని పక్కకు పెట్టగా ఆరు నెలల సుదీర్ఘ మా జేసి పోరాటం ద్వారా మిగతా వారి గోడ ఇల్లు ఇస్తామని కానీ వేరే ప్రాంతంలో ఇస్తామని చెప్పటం మరో కుట్రకు పూనుకున్నారని అర్థమవుతుంది కనుక తక్షణమే వెలుగుమట్లలోనే మిగతా వారికి ఇల్లు ఇవ్వని ఎడల ఖమ్మంలో మరో భూకంపాన్ని చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల ముదిరాజ్ రాఘవేంద్ర, తెలంగాణ విఠల్, ప్రముఖ న్యాయవాది పంజాకుల లక్ష్మీనారాయణ, జేఏసీ ఖమ్మం జిల్లా నాయకత్వం, భూదాన బాధితులు, ఆయా ప్రజా సంఘాల నాయకత్వం పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం కార్యదర్శిగా బారతి లక్ పతి నాయక్ సేవలు అభినందనీయం

### తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమీషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి

**హైదరాబాద్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శిగా పాలన పరమైన చర్యలను చేపట్టడంలో భారతిలక్ పతి నాయక్ ఐఏఎస్ చేసి సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమీషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. సాధారణ కుటుంబానికి చెందిన మహిళ అయినా ఆత్మవిశ్వాసంతో చదువుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించి అంచలంచెలుగా ఎదుగుతూ ఐఏఎస్ హోదాలో, ప్రభుత్వ కార్యదర్శిగా పదవీ విరమణ చేయడం ఆమె పట్టుదలకు నిదర్శనమని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సమాచారా హక్కు చట్టం కార్యదర్శిగా పనిచేసిన భారతిలక్ పతి నాయక్ ఐఏఎస్ ఉద్యోగ పదవీవిరమణ ఆత్మీయ విడ్కోలు సభ సమాచార హక్కు భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కమీషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించి, పదవీవిరమణ సత్కర పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలం పాటు ఆర్టిఐ ప్రభుత్వ కార్యదర్శిగా పని చేసిన భారతి లక్ పతి నాయక్ కార్యాలయంలోని పరిపాలనను గాడిలో పెట్టడానికి కృషి చేశారన్నారు. కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థానాలలో ఉద్యోగులను భర్తీ చేయడంతో పాటు 20 వేల పెండిగ్ కేసులను కమీషనర్‌లు పరిష్కారించడానికి తనవంతు సహకారం అందించారని చెప్పారు. కష్టపడి ఐఏఎస్ స్థాయికి చేరుకోవడంతో పాటు వివిధ జిల్లాలలో తోపాటు సచివాలయంలోని పలు విభాగాలలో ఆమె సేవలందించారని, దాంతో కార్యాలయ పరిపాలనలో మంచి పట్టున్న అధికారిణిగా రాణించారని చెప్పారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలతో పాటు 2014 నుంచి 2023 వరకు వార్షిక నివేధికలు సిద్ధం చేయడంలో ఆమె ఎంతో సహకారం అందించారన్నారు. తొలిసారి శాసన సభకు డిజిటల్ రూపంలో వార్షిక నివేధికలను అందించడంలో కార్యదర్శిగా ఆమె కృషి ఉందని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన భారతి లక్ పతి నాయక్ మాట్లాడుతూ



ఎపిపిఎస్‌సి ద్వారా ఎంపికైన తాను ఉమ్మడి రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో మొట్ట మొదటి మహిళా డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించినట్లు చెప్పారు. . పూర్వపు ఖమ్మం జిల్లా, ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వచ ప్రాంతానికి చెందిన తాను 2025 జూన్ లో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శిగా బాధ్యతల స్వీకరించినట్లు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ విభాగంలో స్పెషన్ సెక్రెటరీగా, ఆరోగ్య శాఖ జాయింట్ కమీషనర్‌గా, జిఏడి డిప్యూటీ సెక్రెటరీగా, మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా, ప్రభుత్వం చిన్నమొత్తాల పొదుపు శాఖ అసిస్టెంట్ కమీషనర్‌గా పని చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌గా, ఆదిలాబాద్ జిల్లా రెవిన్యూ ఆఫీసర్‌గా, మొట్టమొదటి రంగారెడ్డి జిల్లా మహిళా డిప్యూటీ కలెక్టర్‌గా పని చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టిఐ కమీషనర్లు దేశాల భూపాల్, మోసిన ఫర్వీన్ తోపాటు వివిధ సెలక్షన్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సైదాబీ స్వచంద ఉద్యోగ విరమణ వేడుక



**ఖమ్మం క్రైమ్ బ్యూరో :** ఖమ్మం అర్బన్ ఐసిడిఎస్ ద్వారక నగర్ సెక్టార్ చెఱువు బజార్ అంగన్వాడీ కేంద్రం నందు 19 సంవత్సరాలు అంగన్వాడీ ఆయా గా పని చేసిన షేక్ సైదాబీ స్వచంద ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ద్వారక నగర్ సెక్టార్ సూపర్ వైజర్ పి రాధిక సెక్టార్ టీచర్స్ అందరూ కలిసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన షేక్ సైదాబీ ని ఘనంగా సన్మానం చేసి వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాధిక మాట్లాడుతూ సైదాబీ అంగన్వాడీ కేంద్రంలో ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ పిల్లలను ఆట పాటలతో ఆడిస్తూ చాలా చక్కగా పనిచేసిందని అన్నారు. అంగన్వాడీ కేంద్రం నందు టీచర్ కు చేదోడు వాదోడుగా ఉంటూ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ అధికారుల మన్ననలు పొందారని అంగన్వాడీ పిల్లలతో ప్రేమతో మెలుగుతూ తన సొంత పిల్లల లాగా చూసుకొనేదని అన్నారు. సైదాబీ ఎల్లప్పుడూ సుఖ సంతోషంతో ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ షేక్ ఖాజా ఉస్మాన్ బేగం మరియు సెక్టార్ టీచర్స్ షేక్ సైదాబీ పెద్ద కుమారుడు షేక్ లాల్ జాన్ పాషా కూతురు అంగన్వాడీ ఆయమ్మ షేక్. తారాబీ యాకుబ్ పాషా షోయబ్ అక్తర్ జనేద్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు ఉన్నా... దుకాణాలపై

# దండయాత్ర?

## ఐటీసీ కోహినూర్ వద్ద చిన్న వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

## టిజీఐఐసి చర్యలపై బాధితుల ఆరోపణలు

## అభివృద్ధి పేరుతో జీవనోపాధి కోల్పోతున్నామంటున్న వ్యాపారులు





**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ బ్యూరో :** నగరంలోని అత్యంత విలువైన వాణిజ్య ప్రాంతాల్లో ఒకటైన మాదాపూర్ ఐటీసీ కోహినూర్ పరిసరాల్లో గత పదేళ్లుగా చిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న దుకాణదారులు ప్రస్తుతం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తమకు అనుకూలంగా న్యాయస్థానం ఉత్తర్వులు ఉన్నప్పటికీ, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిజీఐఐసి) అధికారులు దుకాణాలను ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

దీంతో అభివృద్ధి, చట్టబద్ధ హక్కులు, జీవనోపాధి అనే మూడు కీలక అంశాలపై ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. బాధితుల కథనం ప్రకారం, దశాబ్దకాలంగా ఇదే ప్రాంతంలో చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషిస్తున్నారు. అయితే ఇటీవల అధికారులు దుకాణాలు ఖాళీ చేయాలని ఆదేశిస్తుండటంతో తీవ్ర ఆందోళన నెలకొంది. తమ వద్ద కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, వాటిని చూపించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. న్యాయస్థానం ఆదేశాలు అమల్లో ఉన్నప్పుడు తొలగింపు చర్యలు ఎలా చేపడుతున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నిస్తున్నారు. వ్యాపారుల వాదన ప్రకారం, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను తాము వ్యతిరేకించడం లేదని, కానీ ఆ అభివృద్ధి కారణంగా జీవనోపాధి కోల్పోయే పేద, మధ్యతరగతి వ్యాపారుల హక్కులను కూడా సమానంగా పరిరక్షించాలని కోరుతున్నారు. పదేళ్లుగా అదే ప్రాంతంలో వ్యాపారం చేస్తూ పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న తమకు ఒక్కసారిగా ఖాళీ చేయమని చెప్పడం వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో మరో ప్రధాన అంశం భూమి వినియోగానికి సంబంధించినది. సంబంధిత భూమిని టిజీఐఐసి ద్వారా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థ వంశీరామ్ బిల్డర్స్కు కేటాయించారనే ప్రచారం నేపథ్యంలో, ప్రభుత్వ భూముల వినియోగంపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను అభివృద్ధి కోసం వినియోగించడం సాధారణ ప్రక్రియే అయినప్పటికీ, ఆ భూమిపై ఏళ్ల తరబడి ఆధారపడి జీవిస్తున్న చిన్న వ్యాపారుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్నారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో ప్రజల హక్కులు, జీవనోపాధి, న్యాయస్థానాల ఆదేశాలు అనే మూడు అంశాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్న సందర్భంలో సంబంధిత అధికారులు చట్టబద్ధ ప్రక్రియను అనుసరించాల్సిన బాధ్యత ఉంటుంది. అదే సమయంలో భూ కేటాయింపులు, తొలగింపు చర్యలు పూర్తిగా చట్టబద్ధంగానే జరుగుతున్నాయనే విషయాన్ని కూడా అధికార యంత్రాంగం ప్రజలకు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి పేరుతో చిన్న వ్యాపారులను తొలగించాల్సి వస్తే, వారికి ప్రత్యామ్నాయ స్థలం, పునరావాసం లేదా తగిన పరిహారం కల్పించడం వంటి అంశాలు కూడా ప్రభుత్వ విధానాల్లో కీలక భాగంగా ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. లేకపోతే అభివృద్ధి ఫలితాలు కొద్దిమందికే పరిమితమై, జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.



## రోడ్లకు మరమ్మతులు చేపట్టండి : చింతల రాఘవేందర్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని మీర్పేట్, జిల్లెల్లుడా, ప్రశాంతి హిల్స్ లో దుర్లభంగా మారిన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలని కోరుతూ బడంగ్పేట్ సర్కిల్ అధికారులకు వినతిపత్ర రూపంలో కోరిన బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్. బడంగ్ఫేట్ సర్కిల్ పరిధిలోని మీర్పేట్, జిల్లెల్లుడా మరియు ప్రశాంతి హిల్స్ ప్రాంతాల్లోని ప్రధాన రోడ్లు పూర్తిగా గుంతలు మరియు విరిగిన తారుతో అత్యంత ప్రమాదకరంగా తయారయిందని, సాయిరాం బేకరీ ఎదురుగా ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ జామ్ తో ఒక్క వాహనం క్రాస్ కావడానికి కూడా కనీసం 5 నిమిషాలు పడుతుందని, దీనివల్ల స్కూల్ పిల్లలు, ఉద్యోగులు, అంబులెన్స్ సర్వీసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అధికారులు రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించవలసిందిగా జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగిందని రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, విజయ్, మనీష్, రవితేజ, సాయి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతా సేవా కార్యక్రమం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్), పెద్దకాపర్తిలో 2001 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రాట్యుటీ ప్రోగ్రాం" ఘనంగా జరిగింది. తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాల పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటుతూ పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్పీకర్ సౌండ్ సిస్టమ్, స్టేజ్‌పై వినియోగించేందుకు కార్పెంటర్, అలాగే తరగతి గదుల కోసం డస్ట్‌లెస్ చాక్ పీస్‌లు ను 2001 ఎస్ ఎస్ సి బ్యాచ్ తరఫున పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్, ఉపాధ్యాయులు మరియు 2001 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు ఇతర బ్యాచ్‌లకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో మల్లేష్, రాఘవేందర్, నరేష్, స్వప్న, అలివేలు, సంతు, శివ, శంకర్ రెడ్డి, నర్సింహ, పి. రాజు, సుధాకర్, దయాకర్, రమేష్, వేణు, స్వామి, భాస్కర్ రావు, రాములు, వెంకట్ రెడ్డి తదితర బ్యాచ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి

**వలిగొండ ఆగస్టు 01(క్రైమ్ మిర్రర్):** వలిగొండ మండల పరిధిలో ఆరూర్ గ్రామానికి చెందిన మర్రి నరసింహ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంత రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే 3వ వార్డు సభ్యుడు కసిరబోయిన మత్స్యగిరి యాదవ్ 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ్ సంఘం మాజీ అధ్యక్షులు ఆవుల స్వామి, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త దామెర అంజయ్య, రేఖ మత్స్యగిరి, గొడ్డేటి మల్లేష్, మర్రి అంజయ్య కసిరబోయిన మహేష్ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.





## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

### ముర్రు పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తినిస్తాయి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి

### సంస్థాన్ నారాయణపురం,



**ఆగస్టు 01,(క్రైమ్ మిర్రర్):** తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని అవి బిడ్డకు రోగనిరోధక శక్తినిస్తాయని సూచించారు. బిడ్డకు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లి పాలు మాత్రమే పట్టించాలని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని సూచించారు. అందుకే ప్రతి తల్లి తన బిడ్డలకు పాలను ఇచ్చి సంరక్షించాలని కోరారు. అనంతరం కాలనీలో తల్లులు, పిల్లలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అరుణ, వార్డు సభ్యురాలు ప్రశాంతి, ఆశా కార్యకర్త సరిత, ఆయా విమల, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595






## బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి కోసం చెక్కుల పంపిణీ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గంలోని మత్స్య వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి కొరకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ఆలయాల అభివృద్ధి కోసం 17.63 లక్షల రూపాయలకు సంబంధించి 43 చెక్కులను అర్చకులు, ఆలయ కమిటీల ప్రతినిధులకు అందజేశారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన కార్మిక నాయకుడు కర్కనాగరాజు



**బాలానగర్, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్) :** మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కూకట్‌పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్.యస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పొన్నం ప్రభాకర్ తో గతంలో విద్యార్ధి నాయకుడిగా వారితో కలిసి పనిచేసిన రోజులను నెమరేసుకున్నారు. కార్మిక నాయకుడిగా కార్మికలకు మరింత సేవ చేయాలని దివంగత నేత పి.జే.ఆర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని కర్కనాగరాజు కు సూచించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించటం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందువుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, మొహ్సిన్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

## కేకే నగర్-1లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

### హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజర్ నరేష్‌కు కాలనీవాసుల వినతిపత్రం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గంధంగూడ పరిధిలోని కేకే నగర్-1 కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కేకే నగర్-1 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శాంతి ఎస్టేట్స్ ప్రతినిధులు శనివారం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజర్ నరేష్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కేకే నగర్-1 సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రభావంతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై బోర్ల నీరు వినియోగానికి పనికిరాని స్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా అవుతున్న హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు తాగునీరు కూడా తగినంత ఒత్తిడితో రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ప్రజల తరఫున ప్రధానంగా రెండు డిమాండ్లను మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీనివాస్‌నగర్ నుంచి కేకే నగర్-1 కాలనీ సంపు వరకు ఉన్న పాత, చిన్న పరిమాణంలోని పైప్‌లైన్‌ను తొలగించి కొత్త 9 అంగుళాల పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గతంలో పనిచేసిన 10 హెచ్‌పీ మోటారు స్థానంలో ప్రస్తుతం ఉన్న 7 హెచ్‌పీ మోటారు కారణంగా నీటి ఒత్తిడి తగ్గిందని, వెంటనే 10 హెచ్‌పీ మోటారును అమర్చి ప్రభుత్వం ప్రకటించిన విధంగా రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేకే నగర్ నుంచి రమేష్, రాము, కార్తీక్, శ్రీనివాస్, రేవంత్, శాంతి ఎస్టేట్స్ నుంచి రామన్న, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొని సమస్యలను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయం చేసిన రమేష్, కిషోర్‌లకు కాలనీ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. వినతిపై హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజర్ నరేష్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సంపులో 10 హెచ్‌పీ మోటారును ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కేకే నగర్-1 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. రాధాకృష్ణ తెలిపారు. సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని కాలనీవాసులు వ్యక్తం చేశారు.

## బూత్ ల వారీగా 24 గంటల ఎస్ ఐ ఆర్ ప్రవాస్ అభియాన్ సమావేశాలు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన 24 గంటల ఎస్ ఐ ఆర్ ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శని వారం నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో నాంపల్లి మండల పరిధిలో బూత్‌ల వారీగా విస్తృత పర్యటనలు నిర్వహించారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాంపల్లి మండల ఇంచార్జ్ అంకూరి నర్సింహా బిఎల్ ఎల్-2లను కలిసి బూత్‌లను సందర్శించి బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశమై సంస్థాగత బలోపేతం, సభ్యత్వ విస్తరణ, ఓటరు జాబితా పరిశీలన, బూత్ కమిటీల సమన్వయం, పార్టీ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు తదితర అంశాలపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అంకూరి నర్సింహా మాట్లాడుతూ, ప్రతి బూత్‌ను పార్టీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిరుమామిళ్ళ గిరి బాబు, వర్త్య శంకర్ నాయక్, శంకర్, పానగంటి మహేష్ గౌడ్, నాంపల్లి శంకర్, నాగిళ్ళ అంజనేయులు, రెడ్డి శంకర్, మండల నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, బి ఎల్ ఏ -2లు, మోర్చాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాలకు చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే రామచందర్ నాయక్, మాజీ కార్పొరేటర్ లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ





**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బోనాల పండుగను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ లు పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణ సాంప్రదాయానికి బోనాల పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా హైదరాబాదులో బోనాల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో అర్హత గల అమ్మవారి ఆలయాలకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు కొలుకుల జైహింద్, అశోక్, వేణు యాదవ్, యాదగిరి, ప్రవీణ్ కుమార్ గుప్తా, బ్రహ్మానంద చారి, సత్తిరెడ్డి, విగ్నేష్, మహేందర్ గౌడ్, ముఖేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు అవసరం



ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి




కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్): వర్షాకాలం మొదట్లో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం మన బాధ్యత అని ట్రాస్మా స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు లయన్ కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ పద్మారావు నగర్ లోని ఆర్ ఎస్ కె హైస్కూల్ ఆవరణ లో, మల్లారెడ్డి హాస్పటల్ సౌజన్యం తో, లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కంటి,పంటికి,స్త్రీల సంబంధిత, పిల్లల వైద్యులు పరీక్షలు చేశారు. తల్లిదండ్రులకు,వృద్ధులకు,కాలనీ వాసులకు, ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.ప్రత్యేక విభాగం ఈసిజి, పంటికి సంబందించిన .అధునాతన పరికరాలతో పరీక్షలు చేయడం జరిగింది. 500 మంది ఈ కార్యక్రమం లో ఉచిత వైద్యమును పొందారు. కార్యక్రమంలో లయన్ ఆంజనేయులు , రవి కుమార్, కిషోర్, వినోద్, బాషా, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి

### డ్వాక్రా మహిళల ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని డీఆర్ఎఫ్‌సీ సర్కిల్‌లో ఉన్న వివిధ ప్రజా సమస్యలతో పాటు డ్వాక్రా గ్రూప్ మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ 118వ డివిజన్ నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 118వ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గాజుల రాహుల్, డివిజన్ కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసిమ, మహిళా అధ్యక్షురాలు పరమేశ్వరి, ఉపాధ్యక్షుడు మహేష్ యాదవ్, లీగల్ సెల్ ప్రతినిధి జై కృష్ణ, యూత్ ప్రెసిడెంట్ టిల్లు, సెక్రటరీ వేణు, సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, జగదీశ్ గౌడ్, కిట్టు, చరణ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం లభించేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ఆప్యాయ వాతావరణంలో పౌర్ణిమ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్





**కూకట్‌పల్లి, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కార్యాలయంలో ఆప్యాయత, ఆత్మీయతల నడుమ కార్యాలయ సిబ్బందిలోని పౌర్ణిమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ పౌర్ణిమకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె జీవితంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో జన్మదినం ఒక ప్రత్యేకమైన సందర్భమని, అది కొత్త ఆశయాలకు, కొత్త లక్ష్యాలకు నాంది పలికే రోజు అని బండి రమేష్ పేర్కొన్నారు. పౌర్ణిమ జీవితంలో కోరుకున్న ప్రతి లక్ష్యం నెరవేరాలని, వృత్తిపరంగా, వ్యక్తిగతంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె చిరునవ్వుతో, సేవాభావంతో, విజయాలతో కూడిన సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పౌర్ణిమ మర్యాదపూర్వకంగా బండి రమేష్ ను కలిసి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆమెకు మిఠాయిలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. కార్యాలయంలోని సిబ్బంది, నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలు స్నేహపూర్వక, ఆప్యాయ వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ కొనసాగాయి. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ పౌర్ణిమకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని, ఆమె ఆయురారోగ్యాలతో, ఆనందంతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు కుటుంబసభ్యుల తరహా ఆత్మీయతను ప్రతిబింబించాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొని పౌర్ణిమకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల అనంతరం అందరూ కలిసి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పౌర్ణిమ జన్మదిన వేడుకలు కార్యాలయంలో ఆత్మీయ అనుబంధాలకు ప్రతీకగా నిలిచి, పాల్గొన్న వారందరిలో ఆనందాన్ని నింపాయి.

# మరో ప్రాణాన్ని కాపాడిన మహబూబ్నగర్ సోను సూద్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మనోహర్

## 39వసారి రక్తదానం చేసి మానవత్వం చాటారు

మహబూబ్నగర్, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్): మహబూబ్నగర్ సోను సూద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో ప్రాణాన్ని కాపాడే సేవా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కొడంగల్ మండలం దౌతాబాద్ గ్రామానికి చెందిన జంగం రాజయ్య గుండె సంబంధిత వ్యాధితో మహబూబ్నగర్ ఎస్ఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, బ్లడ్ ఇన్‌ఫెక్షన్ కారణంగా వైద్యులు అత్యవసరంగా ఆ-పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరమని తెలిపారు. రోగి కుమారుడు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు అనేక బ్లడ్ బ్యాంకులు తిరిగినా ప్లేట్లెట్స్ దొరకలేదు. ఈ సమయంలో సోను సూద్ ఫౌండేషన్ గురించి తెలుసుకుని ఫౌండేషన్ సభ్యులను సంప్రదించారు. సమాచారం అందుకున్న ఫౌండేషన్ ట్రెజరర్ పేట విజయరెడ్డి వెంటనే స్పందించి, సోను సూద్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివకి విషయం తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ అత్యవసరంగా స్పందించి తన ఆ-పాజిటివ్ ప్లేట్లెట్స్ దానం చేసి రోగికి కొత్త ఆశను అందించారు. ఇది మనోహర్ సమాజ సేవక్ 39వ రక్తదానం, అందులో 20వసారి రక్తదానం,




19వసారి ప్లేట్లెట్స్ డొనేషన్ కావడం విశేషం. ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివ మాట్లాడుతూ, “ప్రతి ఒక్క యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి. రక్తదానంపై సమాజంలో మరింత అవగాహన పెరిగితే ఎన్నో అమూల్యమైన ప్రాణాలు కాపాడవచ్చు” అని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ మాట్లాడుతూ, “నేను ఇప్పటివరకు 39 సార్లు రక్తదానం చేశాను. నాకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. ప్రతి ఇంట్లో ఒక రక్తదాత ఉంటే రక్తం కోసం ఏ ప్రాణమూ ఇబ్బంది పడదు” అని తెలిపారు. ఈ కార్యక్రమం మహబూబ్నగర్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్లో జరిగింది. కార్యక్రమంలో సోను సూద్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివ, ట్రెజరర్ పేట విజయ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. రక్తదానం అంటే ప్రాణదానం. ఒక యూనిట్ రక్తం, మూడు ప్రాణాలకు జీవం. మహబూబ్నగర్ సోను సూద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమయంలో స్పందించి మరో ప్రాణాన్ని కాపాడడం మా అదృష్టంగా భావిస్తున్నాం. 39వసారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ కి అభినందనలు. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివ సేవా స్ఫూర్తితో మరెందరో యువత రక్తదాతలుగా ముందుకు రావాలని కోరుకుంటున్నాం.

## బోనాల సందర్భంగా 80 దేవాలయాలకు రూ. 27 లక్షల గ్రాంట్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బోనాల పండుగను పురస్కరించుకుని, జిహెచ్ఎంసి పరిధిలోని అమ్మవారి దేవాలయాల అలంకరణ మరియు ఉత్సవాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, శివరాంపల్లిలోని రాందేవ్ బాబా ఆలయ ప్రాంగణంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధులతో ఆయా ఆలయాల కమిటీలు అమ్మవారి ఆలయాలను సుందరంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని కోరారు. అనంతరం 80 దేవాలయాల కమిటీ సభ్యులకు రూ. 27 లక్షల విలువైన గ్రాంట్ చెక్కులను వారు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ చంద్రశేఖర్ రావు, జే. ఆర్. వర్ధరాజు, రమాదేవి, మోహన్ రెడ్డి, మల్లేష్, వివిధ కాలనీల దేవాలయ లకు సంబంధించిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....



## గణితంలో పీహెచ్‌డీ సాధించిన డాక్టర్ డి. హారిత

### అభినందనలు వెల్లువ -- విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన ఘనత

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01: ముత్తంగిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హారిత గణితశాస్త్రంలో ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా సాధించి విశేష గుర్తింపు పొందారు. “జనరలైజ్డ్ మెట్రిక్ స్పేసెస్‌లో ఫిక్స్‌డ్ పాయింట్ థియరీ మరియు దాని అనువర్తనాలు” అనే అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన గణిత విశ్లేషణ, ఫిక్స్‌డ్ పాయింట్ థియరీ రంగాల్లో విలువైన కృషిగా నిలవడంతో పాటు గణితశాస్త్రంలోని పలు విభాగాలు, అనుబంధ శాస్త్రాల్లోనూ ఉపయోగకరంగా ఉండనుంది. ఈ సందర్భంగా డాక్టర్ హారిత మాట్లాడుతూ, తన విద్యా ప్రయాణంలో అండగా నిలిచిన పరిశోధన మార్గదర్శకులు డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ కృష్ణకుమారి, ఉపాధ్యాయులు, సహచరులు, విద్యార్థులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని తన భర్త శ్రీ బాలనాదం, తల్లిదండ్రులు శ్రీ చిన్న నర్సింహులు, శ్రీమతి కంసమ్మతో పాటు కుటుంబ సభ్యుల సహకారానికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. “ఈ పీహెచ్‌డీ నా ఒక్కరి విజయం కాదు. నా కుటుంబం, గురువులు, పరిశోధన మార్గదర్శకులు, సహచరులు, విద్యార్థులు అందరి విజయమే. విద్య సమాజాన్ని మార్చగల శక్తివంతమైన సాధనం. నాణ్యమైన విద్య, పరిశోధన ద్వారా యువతను తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాను” అని ఆమె తెలిపారు. డాక్టర్ హారిత సాధించిన ఈ ఘనత విద్యార్థులకు, ముఖ్యంగా యువతులకు ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో రాణించేందుకు స్ఫూర్తిదాయకమని పలువురు విద్యావేత్తలు, సహచరులు అభినందనలు తెలిపారు.



## పోతిరెడ్డిపల్లి గ్రామంలో లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న లో-వోల్టేజ్,లోడ్ సమస్యల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు శనివారం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. గ్రామంలోని 15 కేవీ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 25 కేవీ సామర్థ్యానికి పెంచి ఏర్పాటు చేయడంతో విద్యుత్ సరఫరా మెరుగుపడి, లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసి, ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకున్న ఏఎల్ఎం సందీప్‌ను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ గంగాధర్, లైన్‌మెన్ దేవి సింగ్, నరేష్, సత్యం రెడ్డి, హాసన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఉక్కుపాదం

### సర్వే నెం. 993లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01: అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 993లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తహశీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తుతో ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలను నిరంతరం గుర్తిస్తూ, అవసరమైన చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 6 వేల జరిమానా ..!

### ఒక రోజు ట్రాఫిక్ విధులు నిర్వహించాలంటూ కోర్టు ఆదేశం

### ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రాణాలను కాపాడుకోండి

### ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు




**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)::** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన రాట్లావత్ మల్లేష్ పై మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసారు. అంతరంఇబ్రహీంపట్నంలోని న్యాయ స్థానం మేజిస్ట్రేట్ సుజాత ముందు అజరుపర్చగా అతనిని విచారించిన అనంతరం రాట్లావత్ మల్లేష్‌కు. 6 వేల రూపాయలు జరిమానా విధించడంతో పాటు ఒక రోజు పాటు మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ విధులు నిర్వహించాలని ఆదేశించించారు. ఈ సందర్భంగా మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఉచిత యోగా కేంద్రంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు గురువులకు ఘన సన్మానం

## వేలాది మందికి ఉచిత యోగా శిక్షణ అందిస్తున్న కేంద్రం సేవలు ప్రశంసనీయం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్):** గురు--శిష్య పరంపర భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైనదని మరోసారి చాటిచెప్పేలా బోయిన్‌పల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని ఉచిత యోగా కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. యోగా సాధకులు, శిష్యులు, గురువులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 2008లో యోగా కేంద్రాన్ని స్థాపించిన ముఖ్య గురువు రవి గురూజీతో పాటు పవన్ గురూజీ, రంజన్ గురూజీ, నరేందర్ గురూజీ, వినోద్ గురూజీ, శంకర్ గురూజీ, భాగ్యలక్ష్మి గురూజీ, రాయుడు గురూజీ మరియు ఇతర యోగా గురువులను ఒకే వేదికపై శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం గురువుల ఆశీర్వాదాలను శిష్యులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. 18 ఏళ్లుగా నిరంతర యోగా సేవలు 2008లో ప్రారంభమైన ఈ ఉచిత యోగా కేంద్రం గత 18 సంవత్సరాలుగా ఎలాంటి రుసుము లేకుండా వేలాది మందికి యోగా శిక్షణ అందిస్తూ ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తోంది. వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ యోగా సాధనను అందుబాటులోకి తీసుకువచ్చి సమాజానికి విశేష సేవలు అందిస్తోంది. 200 మందికి పైగా యోగా గురువులుగా తీర్చిదిద్దిన కేంద్రం ఈ యోగా కేంద్రం సాధించిన అత్యంత విశిష్ట విజయాల్లో ఒకటి శిక్షణ పొందిన వారిలో 200 మందికి పైగా యోగా గురువులుగా ఎదగడం. వారు ప్రస్తుతం తమ తమ ప్రాంతాల్లో సొంత యోగా కేంద్రాలను స్థాపించి ప్రజలకు ఉచితంగా, సేవాభావంతో యోగా శిక్షణ అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతున్నారు. ఈ విధంగా బోయిన్‌పల్లి యోగా కేంద్రం ఒక శిక్షణా కేంద్రంగా మాత్రమే కాకుండా, కొత్త యోగా గురువులను తయారు చేసే స్ఫూర్తిదాయక సంస్థగా గుర్తింపు పొందింది. గురువుల సేవలను కొనియాడిన శిష్యులు కార్యక్రమంలో పాల్గొన్న యోగా సాధకులు, శిష్యులు మాట్లాడుతూ గురువు చూపిన మార్గమే జీవితాన్ని ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. తమ జీవితాల్లో యోగా ద్వారా వచ్చిన శారీరక, మానసిక మార్పులను గుర్తుచేసుకుంటూ గురువుల సేవలను హృదయపూర్వకంగా కొనియాడారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం గురువులు మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది సంపూర్ణ జీవన విధానమని వివరించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించే గొప్ప సాధన యోగా అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు యోగా సాధన చేస్తే సమాజం మరింత ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు.

**గురుపౌర్ణమి శుభాకాంక్షలు**

వేడుకల ముగింపులో గురువుల ఆశీస్సులతో సమాజంలో యోగా, ఆరోగ్య చైతన్యాన్ని మరింత విస్తరించాలని సంకల్పించారు. గురు--శిష్య బంధం చిరస్థాయిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యాంశాలు, గురువులకు ఘన సన్మానం గురుపూజ, ఆశీర్వచనాలు, యోగా సాధకుల అనుభవాల పంచిక గురు--శిష్య పరంపర గొప్పతనంపై ప్రసంగాలు, యోగా ద్వారా ఆరోగ్య చైతన్య విస్తరణకు పిలుపు. బోయిన్‌పల్లి ఉచిత యోగా కేంద్రం గత 18 సంవత్సరాలుగా వేలాది మందికి ఉచిత యోగా శిక్షణ అందిస్తూ, వందలాది మంది యోగా గురువులను తీర్చిదిద్ది సమాజంలో ఆరోగ్య విప్లవానికి మార్గదర్శకంగా నిలుస్తుండటం విశేషం.



# నర్కుడ గ్రామంలో ఘనంగా వనమహోత్సవం

**ఇంటింటికి మొక్కల పంపిణీ**

**పచ్చని తెలంగాణ నిర్మాణానికి గ్రామస్తుల ప్రతిజ్ఞ**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి, గ్రామ ప్రజలతో కలిసి వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కను చెట్టుగా పెంచి సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని కాపాడాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్వచ్ఛంద కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ఒక్కొక్కరం ఒక మొక్క నాటి -- పచ్చని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడదాం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజల్లో పచ్చదనంపై చైతన్యాన్ని కల్పించింది. గ్రామాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

# వినాయక చవితి, బోనాల నేపథ్యంలో రౌడీ షీటర్లకు అత్తాపూర్ పోలీసుల కౌన్సెలింగ్

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు- ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య హెచ్చరిక**




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాబోయే వినాయక చవితి, బోనాల పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య అధ్యక్షత వహించి రౌడీ షీటర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. పాత నేరప్రవృత్తిని విడిచిపెట్టి చట్టబద్ధమైన పనులు చేసుకుంటూ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలని సూచించారు. రాత్రి వేళల్లో అనవసరంగా సంచరించడం, గుంపులుగా తిరుగుతూ గొడవలకు దిగడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల రాత్రి తనిఖీల సమయంలో ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని, ఇతర ప్రాంతాల రౌడీ షీటర్లు అనుమానాస్పదంగా సంచరిస్తున్నా లేదా ఆశ్రయం పొందినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే బైండ్ ఓవర్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి శనివారం నిర్వహించే పోలీస్ స్టేషన్ తనిఖీలకు హాజరుకావాలని ఆదేశించారు. సన్మార్గంలో నడిచే వారికి చట్టపరంగా అన్ని విధాలా సహకారం అందిస్తామని, తిరిగి నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ సహా కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య హెచ్చరించారు. పండుగల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎంజీఐటీలో తొలి పట్టభద్రుల దినోత్సవం

## వెయ్యికి పైగా పట్టభద్రులకు డిగ్రీలు.. ● ప్రతిభావంతులకు బంగారు, వెండి పతకాల ప్రదానం





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని ప్రముఖ ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ఒకటైన మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) తన చరిత్రలో తొలిసారిగా గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల దినోత్సవం)ను శనివారం కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించింది. 2021లో స్వయంప్రతిపత్తి హోదా పొందిన తర్వాత ఆ విధానంలో విద్యను పూర్తిచేసిన తొలి రెండు బ్యాచ్‌లకు చెందిన వెయ్యికి పైగా పట్టభద్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) అనుబంధ కళాశాలగా గత మూడు దశాబ్దాలుగా విలువలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తున్న ఎంజీఐటీ, ఈ తొలి పట్టభద్రుల వేడుకను సంస్థ చరిత్రలో ఓ మైలురాయిగా నిర్వహించింది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, సంరక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా, పర్సిస్టెంట్ సిస్టమ్స్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్, హెడ్--సీఓఓ ఆఫీస్ ప్రసాద్ చిట్లూరి గౌరవ అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ రెడ్డి వేడుకను ప్రారంభించి అతిథులు, పట్టభద్రులు, తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి ప్రస్థానాన్ని వివరిస్తూ, విలువల ఆధారిత సాంకేతిక విద్యతో ఎంజీఐటీ దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఒకటిగా ఎదిగిందని పేర్కొన్నారు. గౌరవ అతిథి ప్రసాద్ చిట్లూరి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు మానవతా విలువలు, నైతికత, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంజీఐటీ విద్యార్థులను ఉద్యోగ అవకాశాలకు మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతోందని ప్రశంసించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా కాలానుగుణ మార్పులకు అనుగుణంగా విద్యా విధానాన్ని అభివృద్ధి చేసుకుంటూ వస్తున్న ఎంజీఐటీని అభినందించారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో యువ ఇంజినీర్లు కీలక పాత్ర పోషించాలని, ప్రపంచ స్థాయి ఆలోచనలతో దేశాభివృద్ధికి తమ సేవలను అంకితం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్రమోహన్ రెడ్డి పట్టభద్రులతో వృత్తి నైతికత, నిబద్ధత, మానవత్వం, సామాజిక బాధ్యతలను పాటిస్తూ సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వయంప్రతిపత్తి విధానంలోని తొలి బ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకులు జె. ప్రతాప్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి. వెంకట రమణ, అకడమిక్ అండ్ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. అంకమ్మరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. చివరగా ప్రొఫెసర్ కె. అంకమ్మరావు అతిథులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది. మూడు దశాబ్దాల ప్రస్థానంలో నిర్వహించిన ఈ తొలి పట్టభద్రుల దినోత్సవం ఎంజీఐటీ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# యువతులకు మహిళల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

**మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో చట్టాలు, పోలీసు సేవలపై అవగాహన**







**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో యువతుల కోసం మహిళల భద్రత -- భద్రతా చర్యలు, పోషకాహారం, పోక్సో చట్టం--2012, బాల్య వివాహాల నిషేధ చట్టం--2006 అంశాలపై గ్రాండ్ గార్డెన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సి. హెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా పోలీసు సిబ్బంది, స్పందన బృందం పాల్గొని బాలికలు, యువతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం ఎలా పొందాలి, మహిళల కోసం అందుబాటులో ఉన్న పోలీసు సేవలు, పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు కల్పించిన రక్షణ, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, వాటిని నిరోధించేందుకు ఉన్న చట్టాల గురించి వివరించారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనానికి పోషకాహారం ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఎస్‌హెచ్‌వో సి. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి బాలిక తన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి వేధింపులు, అన్యాయాలు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల భద్రతకు తెలంగాణ పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సిబ్బంది, స్పందన బృందం సభ్యులు, విద్యార్థినులు, మహిళలు పాల్గొని చట్టాలు, మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు విజయవంతంగా నిర్వహించారు.

# మంత్రి వివేక్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ చిల్లర రాజకీయం

## అసత్య ప్రచారాలతో అభివృద్ధిని అడ్డుకోలేరు: వొడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్: జూలై 1 (క్రైమ్ మిర్రర్) :** వర్షాల కారణంగా రామకృష్ణాపూర్ లో దెబ్బతిన్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్-363) సర్వీస్ రోడ్డు, కల్వర్టును పరిశీలించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి సోషల్ మీడియా, వాట్సాప్ వేదికగా దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం దుబ్బపల్లి సర్వీస్ రోడ్డులోని దెబ్బతిన్న కల్వర్టును స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన ప్రతిపక్షం, మంత్రి వ్యాఖ్యల వీడియోలను కత్తిరించి తప్పుడు ప్రచారం చేయడం బీఆర్ఎస్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంఘటన స్థలంలో ఫోటోగ్రాఫర్‌కు సమస్య తీవ్రత, దెబ్బతిన్న ప్రాంతం స్పష్టంగా కనిపించేలా చిత్రాలు తీయాలని మాత్రమే సూచించారని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆ ఫోటోలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పాటు కేంద్ర రహదారుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అత్యవసరంగా నిధులు, పనులు మంజూరు చేయించాలనే ఉద్దేశంతోనే ఆ సూచనలు చేశారని వివరించారు. ఈ నిజాలను దాచిపెట్టి, వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బీఆర్ఎస్ నాయకుల బాధ్యతారాహిత్యమన్నారు. భరత్‌నగర్,దుబ్బపల్లి సర్వీస్ రోడ్డుపై కుర్మపల్లి చెరువు అవుట్‌ఫ్లో కాలువ కారణంగా ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమవుతోందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నాయకులు ఈ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు లేఖ రాశారని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు నివేదికలు సమర్పించినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ఈసారి భారీ వర్షాలకు రోడ్డు మరింత దెబ్బతిందన్నారు. సర్వీస్ రోడ్డు, బాక్స్ కల్వర్టు, లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారని వెల్లడించారు. అసత్య ప్రచారాలతో చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోలేరని, ప్రజలే అలాంటి కుట్రలకు తగిన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, క్యాతనపల్లి మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొట్టే సుధాకర్, మాజీ జెడ్పీటీసీ యాకూబ్ అలీ మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా సాగాలంటే అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని కోరారు. పరస్పర విమర్శల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ పోలం సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, సోషల్ మీడియా ఇన్‌చార్జి బొద్దుల ప్రేమ్ సాగర్, కార్యదర్శులు కునారపు శివ, పైడాకుల శ్రీనివాస్, రాపాక రాజు, భైర మల్లేష్, వెనిగల శ్రీనివాసరావు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుర్రం అనిల్ కుమార్, నాయకులు దాముక రమేష్, ఆలేటి వెంకటేశ్, నేరెళ్ల చంద్రయ్య, పందిరి లింగయ్య, కనుకుంట్ల కనకయ్య, కనకం వెంకటేష్, మస్కం సంపత్, రంజిత్ కుమార్, పోగుల లచ్చులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- సీఐటీయూ పిలుపు

## బండ్లగూడ జాగిర్‌లో జీహెచ్ఎంసీ వర్కర్స్ యూనియన్ సమావేశం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గండిపేట మండలం బండ్లగూడ జాగిర్‌లోని కిస్మత్‌పూర్ చౌరస్తాలో జీహెచ్ఎంసీ వర్కర్స్ యూనియన్ నాయకుడు జగన్ అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల సమస్యలు, కేంద్ర ప్రభుత్వ విధానాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ అనుకూల విధానాలు, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం వల్ల కార్మికుల హక్కులు దెబ్బతిన్నాయని, పనిగంటలు పెరగడంతో పాటు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కూడా పరిమితమవుతోందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని కోరారు. జీతాలపై పన్నుల పేరుతో కోతలు విధించకుండా పూర్తి వేతనం చెల్లించాలని, అవసరమైతే సంబంధిత భారం జీహెచ్ఎంసీ భరించాలని సూచించారు. అదేవిధంగా కార్మికులందరికీ బీమా సౌకర్యం, రూ.50 వేల అంత్యక్రియల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, రిటైర్మెంట్ పింఛన్, ఒంటరి మహిళ పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2025 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో మార్పులకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఆగస్టు 10న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మూడు సంఘాల తరఫున పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం. అశోక్, జీహెచ్ఎంసీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, బండ్లగూడ ఏరియా సీఐటీయూ కన్వీనర్ సుభాష్, సురేష్, యాదగిరి, తోఫిక్, రావులకొల్లు నరేందర్, మల్లేష్, వెంకటేష్, శ్యామ్, పార్వతమ్మ, జ్యోతి, సబిత, మీనా తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




# బోనాల పండుగ బుద్వేల్ పోచమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణం


## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో భక్తులకు మెరుగైన సౌకర్యం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బోనాల పండుగ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చొరవతో బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలోని పోచమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ప్రతి ఏడాది బోనాల సందర్భంగా వేలాది మంది భక్తులు పోచమ్మ ఆలయానికి తరలివస్తుండటంతో, రహదారి దెబ్బతినడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ బోనాల పండుగకు ముందే రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో భక్తులకు ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు సులభంగా రాకపోకలు సాగించేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి, బి. రాజు నేత తదితరలు పాల్గొన్నారు

# ఉప్పరపల్లి నల్ల పోచమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాలకు చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఉప్పరపల్లిలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి కోసం మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రోటోకాల్ విభాగానికి చెందిన వేణుగోపాల్, స్థానిక నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రబిందువులని, వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తోందన్నారు. మంజూరైన నిధులను ఆలయాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కుల పంపిణీ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముఖ్యమంత్రి ప్రోటోకాల్ ప్రతినిధి వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మహిళలకు ఆర్థిక సాధికారతపై అవగాహన

## మంచిర్యాలలో క్రెడిట్ యాక్సెస్ గ్రామీన్--సీఏఐఎఫ్ వర్క్‌షాప్



**మంచిర్యాల, జూలై క్రైమ్ మిర్రర్):** గ్రామీణ మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత లక్ష్యంగా క్రెడిట్ యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ (గ్రామీణ కూట), క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ (సీఏఐఎఫ్) ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాలలో సామాజిక-ఆర్థిక అభివృద్ధి (ఎస్ఈడీ) వర్క్‌షాప్ నిర్వహించారు. డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ రెల్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి 250 మందికి పైగా మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెల్ల మాట్లాడుతూ బాధ్యతాయుత రుణ వినియోగం, రుణ చెల్లింపుల్లో క్రమశిక్షణ, పొదుపు అలవాట్లు, డిజిటల్ మోసాల నివారణ, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యతతో పాటు బాధ్యతాయుతమైన రుణ వినియోగం కుటుంబాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా సైబర్ క్రైమ్ అధికారులు డిజిటల్ లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల బారిన పడకుండా పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు. గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని, అపరిచిత లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. సీఏఐఎఫ్ సంస్థ విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, గ్రామీణాభివృద్ధి, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలను నిర్వహిస్తూ, గ్రామీణ మహిళలకు సూక్ష్మ రుణ సేవల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్‌హెచ్‌వో ఎం. మారుతి కుమార్, సామాజిక సంక్షేమ అధికారి ఏ. కిషోర్ కుమార్, సైబర్ క్రైమ్ ఏఎస్సై కె. రంజిత్, తిరుపతి, సైబర్ క్రైమ్ సిబ్బంది, సంస్థ ప్రతినిధులు, మహిళలు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.

# యువత మేలుకో.. ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియలో పాల్గొనండి

## ఆగస్టు 10 వరకు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకుల పిలుపు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మణికొండ, నెక్నంపూర్ డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ సహాయ శిబిరంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియకు స్పందించకపోతే ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఎన్నికల సంఘం ఈ ప్రక్రియ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించడం ప్రజలకు మరో మంచి అవకాశం అని పేర్కొన్నారు. ప్రత్యేకించి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలతో ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. శిబిరంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు ఎక్కడ లభిస్తాయి, సంబంధిత బీఎల్‌వో వివరాలు, 2002 నాటి ఓటరు వివరాల ఆధారంగా దరఖాస్తులు ఎలా పూరించాలి, మ్యాపింగ్ ప్రక్రియ ఎలా చేపట్టాలి వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి, దరఖాస్తుల పూరణలో పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీద నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, షేక్ ఆరిఫ్, భాను చందర్ తదితరులు పాల్గొని ఓటర్లకు మార్గనిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును నమోదు చేసుకుని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నూతన కొత్తకోట మండల కుమ్మర యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

### గౌరవ అధ్యక్షులు బి శ్రీనివాసులు

### యువజన సంఘం అధ్యక్షుడు కె రామకృష్ణ

### ప్రధాన కార్యదర్శి ఎల్ వి రవి

### కోశాధికారి కె రాజయ్య



**వనపర్తి ఆగస్టు 1 క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర కుమార సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు.ప్రధాన కార్యదర్శి దయానంద్. వనపర్తి జిల్లా అధ్యక్షులు సుగురు రాములు. ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు. ఉపాధ్యక్షులు. వైయస్ రాజశేఖర్. కోశాధికారి శ్రీనివాసులు. జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి. స్టీరింగ్ కమిటీ సభ్యులు నరసింహ. కొత్తకోట మండలం అధ్యక్షుడు సత్యన్న పిలుపుమేరకై శనివారం కొత్తకోట మండల యువజన కుమ్మర గౌరవ అధ్యక్షులు. బి శ్రీనివాసులు. గౌరవ సలదారులు. కె.పరశురాముడు..అధ్యక్షులు కె . రామకృష్ణ. ఉపాధ్యక్షులుగా. బాలకృష్ణ. రాములు. ప్రధాన కార్యదర్శి కె ఎల్ వి రవి. కోశాధికారి కె రాజయ్య . ప్రచార కార్యదర్శి. వెంకటేష్. కార్యదర్శులు. కృష్ణయ్య. రాజు. రవి. వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల బాడీ ఆధ్వర్యంలో వారందరికీ శాలువలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు సుగురు రాములు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు కుమార సంగం బలోపితం చేయడానికి ఐక్యతతో పోరాడుదామని అన్నారు.మనకు కావలసిన హక్కులకు కోసం మనం పోరాడాలని తెలిపారు. మట్టి కుండలను. వాడకుండా రకరకాల స్టీల్ పాత్రలను ముందుకు తెస్తున్నారని. స్టీల్ పాత్రలు వాడితే క్యాన్సర్ల బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. అందుకొరకు మనము ఐక్యతతో పోరాడి మళ్లీ కుండాలను వాడే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో. వనపర్తి. రూరల్ మండల్ అధ్యక్షులు శివ. జిల్లా నాయకులు. రాము. స్వామి. రవి. రామకృష్ణ. రాముడు. రామస్వామి. కొత్తకోట మండల కుమ్మర సంఘం నాయకులు. శ్రీనివాసులు. తిరుపతయ్య. ఆర్టీసీ యాదగిరి. ఆంజనేయులు. కుల సంఘం బంధుమిత్రులు. తదితరులు పాల్గొన్నారు



## ఉప్పర్‌పల్లి గ్రామంలో రహదారుల పరిశీలన త్వరితగతిన అభివృద్ధి పనులకు చర్యలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని ఉప్పర్‌పల్లి గ్రామంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులపై శనివారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఎర్రబోడ ప్రధాన రహదారితో పాటు చైతన్య విలాస్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాల్లోని రోడ్ల పరిస్థితిని అధికారులు పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనుల కోసం అంచనాలు సిద్ధం చేశారు. ఈ పరిశీలనలో డీఈ , ఏఈఈ , ఫీల్డ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి పాల్గొని రహదారుల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పర్‌పల్లి గ్రామంలోని దెబ్బతిన్న రహదారులను అత్యవసరంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంతో పాటు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో అవసరమైన నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు సంబంధిత విభాగాలకు సూచించారు. స్థానికులు కూడా రహదారుల అభివృద్ధికి చర్యలు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు రవీందర్ రెడ్డి, ధర్మారెడ్డి, రాజేష్, రమేష్ నాయి, రాజేశ్వర్, ప్రవీణ్ గౌడ్, ఝూన్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ని అన్ని గ్రామాలలో 100% పూర్తి చేయాలి

### చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐ ఆర్ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాలలో 100% పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం లోని మరికల్ గ్రామ పంచాయితీలలో శనివారం ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ, బి ఎల్ఏలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతు గ్రామ సర్పంచు బిఎల్ఏ బిఎల్ఓ లకు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న కుర్వ వెంకటయ్య, నడిమింటి శివకుమార్ నర్సిములు యస్వంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యులకు పనిని కల్పించండి




**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమైనది అని వారికి గ్రామపంచాయతీలలో పనిని కల్పించాలని కుల్కచర్ల 11వ వార్డు సభ్యులు మోత్కూరు వెంకటేష్ పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో శనివారం జరిగిన గ్రామసభలో వివిధ అంశాల గురించి తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 11వార్డ్ మెంబెర్ మోత్కూర్ వెంకటేష్ తమ వార్డులో సమస్యల గురించి గ్రామ సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య పంచాయతీ కార్యదర్శి ఎంపిఓ భాస్కర్ ఉప సర్పంచ్ విజయకుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది తమ అంతేరేణి గుట్ట 11 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల,చేతిపంపు, వీధిలైట్లు స్తంభాల గురించి సమస్యలు ఉన్నాయని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కే రాంరెడ్డి వినోద్ ఉత్తర మంజుల ప్రజా ప్రతినిధులు గదే మహిపాల్ కాటన్ పల్లి అంజిలయ్య భీమయ్య చెన్నయ్య అధికారులు పెంటయ్య వెంకటయ్య అంగడి వాడి టీచర్స్ పద్మమ్మ ఆశ వర్కర్లు స్వరూప సునీత జయమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నెక్లెస్ రోడ్ నర్సరీ మేళాలో ఉచితంగా ఐదు మొక్కల పంపిణీ

### లక్ష కుటుంబాలకు మొక్కలు అందించడమే లక్ష్యం

### అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్ గోపిడి



హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో, సీటీజీ సహకారంతో నెక్లెస్ రోడ్‌లో నిర్వహిస్తున్న నర్సరీ మేళాలో నగరవాసులకు ఆధార్ కార్డు ఆధారంగా ఒక్కో కుటుంబానికి ఉచితంగా ఐదు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్ గోపిడి ఐఎఫ్ఎస్ మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. హైదరాబాద్ వంటి మహానగరంలో వేగవంతమైన జీవనశైలి, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం, రసాయన అవశేషాలతో కూడిన ఆహారం, జీవనశైలి సంబంధిత వ్యాధుల పెరుగుదల వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి మూడు పండ్ల మొక్కలు, రెండు ఔషధ లేదా అలంకరణ మొక్కలు కలిపి మొత్తం ఐదు మొక్కలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది లక్ష కుటుంబాలకు ఐదు లక్షల మొక్కలను పంపిణీ చేయాలనే మహత్తర లక్ష్యంతో హెచ్‌ఎమ్‌డిఎ అర్బన్ ఫారెస్ట్రీ పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా 800 కుటుంబాలకు మొత్తం 4,000 మొక్కలను పంపిణీ చేశారు. వీటిలో మామిడి, ఉసిరి, నిమ్మ, గోరింట, నిమ్మగడ్డి, అకాలిఫా బ్రౌన్, టెకోమా, జమ్మి వంటి పండ్ల, ఔషధ, అలంకరణ మొక్కలు ఉన్నాయి. నగరంలోని ప్రతి పౌరుడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకుని హైదరాబాద్‌ను మరింత హరిత, ఆరోగ్యవంతమైన మహానగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని రోహిత్ గోపిడి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంపై ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయడంతో పెద్ద సంఖ్యలో నగరవాసులు పాల్గొన్నారని అధికారులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా కాలుష్య నియంత్రణకు దోహదపడతాయని మొక్కలు స్వీకరించిన లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ చక్రపాణి, హెచ్‌ఎండీఏ ప్రజా సంబంధాల అధికారి శ్రీకాంత్, సిటీ టెర్రస్ గార్డెనర్స్ కో-ఫౌండర్ సరోజ, హార్టికల్చర్ అధికారి జ్ఞానసుందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సౌమ్య, ప్లాంటేషన్ అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం లో రెండేళ్ళ లో రెట్టింపు అయిన అగ్రి బీ ఎస్సీ సీట్లు.

### ఈ ఏడాది సుమారు 2,000 సీట్ల భర్తీ

### భారీ గా తగ్గిన ప్రత్యేక కోటా రుసుములు

### ఉప కులపతి అల్దాస్ జానయ్య



గండిపేట(క్రైమ్ మిర్రర్): 2026-27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విద్యాలయం పరిధి లోని 13 కళాశాలల్లో బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్,ఇతర డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకి ఆన్ లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోందని ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. తెలంగాణా ఎప్ సెట్ -2026 లో అర్హత సాధించిన అభ్యర్థులు ఆగస్టు 11 వ తేదీ వరకు దరఖాస్తు రుసుము చెల్లించి ఆగస్టు 12 వ తేదీ లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు దాఖలు చేయవచ్చని ఆయన సూచించారు. తాను ఉప కులపతి గా బాధ్యతలు చేపట్టిన ఈ రెండేళ్ళ లో కొత్త కళాశాలల ఏర్పాటు,సీట్ల పెంపు,రుసుముల తగ్గింపు ల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జానయ్య తెలిపారు. 2023-24 లో బీఎస్సీ(ఆనర్స్)అగ్రికల్చర్ సీట్లు 1012 ఉండగా 2026-27 విద్యాసంవత్సరానికి సుమారు 2,000 అయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకి ఒక వ్యవసాయ కళాశాల ఉండాలన్న పిజెటిఎయు ప్రతిపాదన కి అనుగుణం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నిరుడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కొడంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లా లోని హుజూర్ నగర్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని డిచ్ పల్లి లలో కొత్త కళాశాలల ఏర్పాటుకి అనుమతిచ్చారని తెలిపారు. నిరుడు ఈ కొత్త కళాశాలలలో ఒక్కో దాని లో 30 సీట్లు భర్తీ చేశామన్నారు. ఈ ఏడాది నుంచి ఈ కళాశాల లలో ఒక్కొక్కదాని లో 120 సీట్లు అదనం గా భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధం గా ప్రత్యేక కోటా సీట్ల రుసుములని గణనీయం గా తగ్గించామని జానయ్య తెలిపారు. 2023-24 లో ప్రత్యేక కోటా సీట్ల ఫీజు ఏక కాలం లో పది లక్షల రూపాయల చెల్లింపు తో పాటు ఒక్కో ఏడాదికి ఒక లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉండేదని తెలిపారు. ఈ రుసుములని గణనీయం గా తగ్గించి 2026-27 కి ఒక్కో సెమిస్టర్ కి రుసుము ని కేవలం రూ.75,000 గా నిర్ణయించామన్నారు.అదే విధం గా ఎన్.ఆర్.ఐ కోటా లో 2023-24 లో ప్రవేశ సమయం లో అభ్యర్థులు ఒకే సారి 30 లక్షల రూపాయలు చెల్లించి ఒక్కో సెమిస్టర్ కి లక్ష రూపాయల ఫీజు చెల్లించాల్సి వచ్చేదన్నారు .దాన్ని బాగా తగ్గించి 2026-27 కి ఒక్కో సెమిస్టర్ కి రూ.1,35,000 కి పరిమితం చేసామని జానయ్య వివరించారు.

**19 వ ర్యాంక్ తో పాటు అన్ని గుర్తింపులు ఉన్న అగ్రి వర్సిటీ..**

దేశం లోని సుమారు 80 వ్యవసాయ ,మరియు వ్యవసాయ అనుబంధ విశ్వ విద్యాలయాల్లో 2026లో పిజెటిఎయు 19 వ ర్యాంక్ లో నిలిచిందని జానయ్య తెలిపారు.అంతే కాకుండా 1964 లో దేశం లోనే రెండవ వ్యవసాయ విశ్వ విద్యాలయం గా స్థాపితం అయిన ఈ విశ్వ విద్యాలయం నాటి నుంచి నేటి వరకూ ఐకార్, యూ జీ సి లు నిర్ధారించిన నాణ్యత,ప్రమాణాలు కలిగి ఉందన్నారు.ఈ విశ్వ విద్యాలయానికి ,దీని పరిధి లోని అన్ని కళాశాల లకి ,కోర్సులన్నిటి కి ఐకార్ అక్రిడేషన్ ఉందన్నారు.ఐకార్ నిబంధనల ప్రకారం కొత్త గా ఏర్పాటైన కళాశాలల కి తొలి ఐదు సంవత్సరాలు అక్రిడేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. కాబట్టి తొలి ఐదేళ్ళు ఐకార్ అక్రిడేషన్ ఉన్నట్లు గానే పరిగణించాల్సి ఉంటుందని వివరించారు. 2027 మార్చి వరకూ పిజెటిఎయు ,దాని పరిధి లోని అన్ని కళాశాలలు,కోర్సులకి ఐకార్ అక్రిడేషన్ యూజీసీ కి సంబంధించిన విద్యా ప్రమాణాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**కృత్రిమ మేధస్సు,ఆధునిక ప్రయోగ శాల ల తో కొత్త హంగులు...**

గత రెండేళ్ళ గా పిజెటిఎయు పరిధి లోని అన్ని కళాశాల లు,పరిశోధనా స్థానాల్లో కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన ప్రయోగ శాలలు ,మౌలిక వసతులు ఏర్పాటు చేసి సమకాలీన వ్యవసాయ రంగానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక అంశాల్ని బీ ఎస్సీ(అగ్రికల్చర్) సిలబస్ లో చేర్చామని తెలిపారు. తద్వారా పిజెటిఎయు నుంచి పట్టభద్రులైన వారికి ఆకర్షణీయమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం గా చర్యలు తీసుకుంటున్నామని అల్దాస్ జానయ్య వివరించారు.

## ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ ఢ ప్లేస్‌మెంట్ జాబ్ మేళా....ప్రిన్సిపాల్ సక్రు

### ఆగస్టు 6న ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లిలో నిర్వహణ

### ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యం

### అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ప్రభుత్వ ఐటీఐ/అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), టేకులపల్లి, ఖమ్మం ఆధ్వర్యంలో ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం 100 శాతం అప్రెంటిస్‌షిప్ ఢ ప్లేస్‌మెంట్ జాబ్ మేళాను ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ ప్రిన్సిపాల్ జి. సక్రు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించ నున్నట్లు తెలిపారు. ఐటీఐ, ఏటీసీలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ జి. రవి (టి.ఓ.), ఖమ్మంను 9989637594 నంబర్‌లో సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.